# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 506 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.04 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4






నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# మావోలు మారు మనస్సు పొందాలి

**ప్రజాస్వామ్యం కోసం గన్ కంటే ప్రజా గొంతుకవ్వాలి**

**(డాక్టర్ ప్రకాష్ జాదవ్ నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్ )**

**భారతదేశ అడవుల్లో తుపాకీ శబ్దం క్రమంగా మసకబారుతోంది.**

**కార్పొరేట్ శక్తుల మెలి ముసుగులో మిలిటరీ, పోలీస్ రాజ్య ఆధిపత్యం విస్తరిస్తోంది.**

నివాస్ న్యూస్ ప్రతినిధి

మావోల శత్రువు ఇప్పుడు ప్రభుత్వం కాదు ు ప్రభుత్వం వెనుక దాక్కున్న కార్పొరేట్ రంగా తోడేళ్లని గుర్తించాల్సిన సమయం ఇది. అడవి యుద్ధం నుంచి "రెండు అడుగులు వెనక్కు – ఒక అడుగు ముందుకు" అనే వ్యూహంతో మావోలు కొత్త దారిని వెతకాలి. ప్రభుత్వం ఒక వైపు యుద్ధం ప్రకటించిన నేపథ్యంలో, అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ కొత్త వ్యూహాత్మక ఆలోచనలకు పదును పెట్టాలి.

విప్లవం అంటే తుపాకీ కాదు ు మనసు మార్పు

"విప్లవం" అనే పదం ఒకప్పుడు భయపెట్టేది. ఇప్పుడు అదే విప్లవం తార్కిక వాదం వైపు సాగుతోంది.

వామపక్ష విప్లవవాదులు చట్టబద్ధంగా, ప్రజల మధ్యలో ఉండి గర్జిస్తే, విప్లవం మరో అవగాహన రూపంలో పునర్జన్మ పొందుతుంది.

గన్ పట్టిన మావోలు గ్రహించాల్సిన సమయం ఇది...విప్లవం అంటే తుపాకీ మార్చడం కాదు, మనసు మార్చడం. ప్రజాస్వామ్య మార్గంలో, మానవ హక్కుల హద్దుల్లో కొత్త విప్లవానికి నాంది పలకాలి.

కార్పొరేట్ పంజా ు అరణ్యాల అగ్ని

ప్రస్తుతం జరుగుతున్నది అభివృద్ధి కాదు...కార్పొరేట్ దోపిడీకి రాజ్యం వేసే గ్రీన్ సిగ్నల్. అటవీ చట్టాల సడలింపు, ఖనిజ ప్రైవేటీకరణ, గిరిజన భూముల స్వాధీనం ు

ఇవన్నీ వనరులపై కార్పొరేట్ కబ్జాకు పునాదులు. అడవిని కాపాడాల్సిన పోలీసులు, సైన్యం ఇప్పుడు వనరులను కాపాడే

కార్పొరేట్ మిలీషాలుగా మారుతున్నాయి. "నేషనల్ ఇంటరెస్ట్" పేరుతో అడవిని నాశనం చేయడం అంటే రాజ్యం దొంగ దుస్తుల్లో దోపిడీదారుడిగా మారడమే.

మావోల లొంగుబాటులో ప్రజా స్వరం

తుపాకీతో దారి తప్పిన మావోలు ఎర్రస్వప్నం కళ్లల్లో పెట్టుకొని కాలంతో పోరాడారు. కానీ వారి యుద్ధం ఎంతమందిని చైతన్య పరిచిందో, అంత మందిని అభివృద్ధి పరిచిందో? ప్రజలు, సైనికులు, పోలీసులు ఎందరో బలైపోయారు కానీ మార్పు ఎవరికి ఎక్కడ వచ్చింది? గ్రహించాలి. ఇప్పుడు తుపాకీ పక్కన పెట్టి మావోలు ప్రజల మనసుల్లో దూసుకెళ్లే మాటలు మాట్లాడే సమయం.

అర్బన్ నక్సల్ ు కొత్త అవగాహన విప్లవం

ఇప్పుడు "అర్బన్ నక్సల్" అనే పదం పాలకులను భయపెడుతోంది. అది మావోయిజం కాదు ు ఒక ప్రజా అవగాహన ఉద్యమం. కానీ ప్రశ్నించే గొంతుకలకు రాజ్యం పెట్టే కొత్త పేరు అర్బన్ నక్సల్... పాలనలో లోపాలను ప్రశ్నించే విద్యావంతుడు,

కార్పొరేట్ యాజమాన్యాన్ని విమర్శించే పౌరుడు, ప్రభుత్వ దోపిడీని బయటపెట్టే

ఇవ్వరినైనా "దేశద్రోహి"గా ముద్ర వేయడం పాలకుల పద్ధతి. కానీ ఈ ప్రశ్నించే గొంతుకలు రాజ్యాంగ బాటలో ఉంటే, వారి మాటలే భవిష్యత్ విప్లవానికి నాంది అవుతాయి. అర్బన్ నక్సలిజం అంటే భయం కాదు ు తర్కం.

ప్రశ్నించడం శత్రుత్వం కాదు అని రాజ్య పాలకులు గ్రహించాలి.

రూరల్ నక్సల్ ు వనరుల సంరక్షక శక్తి

గ్రామీణ ప్రాంతాల్లో కూడా కొత్త తరంగం మొదలైంది. గన్ లేకపోయినా ఆలోచన ఉన్న రైతులు, గిరిజనులు, పల్లె



మేధావులు ఇప్పుడు "రూరల్ నక్సల్స్." వారికి పార్టీ లేదు కానీ ప్రజాశక్తి ఉండాలి. దోపిడీకి గురైన వారు లొంగుబాటు మావోలతో కలిసి చట్టబద్ధమైన మార్గంలో నడిస్తే అదే నిజమైన నవశకం విప్లవం!

భవిష్యత్తు ు తుపాకీ కాదు, తర్కం

దేశ భవిష్యత్తు అడవుల్లో కాదు ు విశ్వవిద్యాలయాల్లో ఉండాలి...

గన్‌లో కాదు ు కలంలో ఉండాలి...

ఎర్ర జెండాలో కాదు ు న్యాయ, చట్టపరమైన పోరాటంలో ఉండాల్సిన సమయం...

వ్యవస్థలో మావోలు మాయమవ్వకూడదు

వారి స్ఫూర్తి మాత్రం సమాజం నుంచి నశించకూడదు. విప్లవం తుపాకీ మంటల్లో కాదు, ప్రజల అవగాహనలో మెలుకువ కలిగించాలి. ప్రజాస్వామ్యం అంటే చప్పట్లు కొట్టే జనసమూహం కాదు

ప్రశ్నించే గొంతుకలు అవ్వాలి.

మావోలు ఇప్పుడు అదే గొంతుకలకు చేయూత నివ్వాలి. అడవులు విడిచి నగరాలకి వస్తే,

తుపాకీ విడిచి చట్టాన్ని పట్టుకుంటే,


విప్లవంమళ్లీబతుకుతుంది. ఈసారిరక్తంతోకాదు,బుద్ధితో రాసిన విప్లవం అవుతుంది!






# కంట్రోల్ రూమ్ లో 9912919545, 9440854433 నంబర్ల ఏర్పాటు

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 3 రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఆర్టీసీ ఎండీ, రవాణా కమిషనర్, ఫైర్ డీజీలను అదేశించారు. ఈ ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులతో ఆదేశించారు. ఈ దుర్ఘటనలో క్షతగాత్రులను వెంటనే హైదరాబాద్?కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన




వారికి అత్యవసర వైద్య సేవలు అందించేందుకు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారందరిని కాపాడేందుకు వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని.. హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర సచివాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. ప్రమాదానికి సంబంధించి సమాచారం, క్షతగాత్రులు, బంధుమిత్రులు, ఇతర కుటుంబ సభ్యుల కోసం కంట్రోల్ రూమ్ లో 9912919545, 9440854433 నంబర్లను ఏర్పాటు చేశారు.

# గాయపడిన వారికి తగిన వైద్యం అందించేందుకు గాంధీ ఉస్మానియా ఆసుపత్రి ప్రత్యేక ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 3

ప్రమాదం లో గాయపడిన వారికి తగిన వైద్యం అందించేందుకు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రి లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎం అదేశించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారందరిని కాపాడేందుకు వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని.. హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు






# చేవెళ్ళ బస్సు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం - పవన్ కళ్యాణ్ (ఉప ముఖ్యమంత్రి)



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 3

తెలంగాణ రాష్ట్రం చేవెళ్ళ దగ్గర చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో... ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీ కొట్టడంతో 17 మంది మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

# కొనసాగుతున్న చంద్రబాబు లండన్ పర్యటన



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 3

సీఎం చంద్రబాబు రెండో రోజు లండన్ పర్యటన కొనసాగుతోంది. నేడు వివిధ సంస్థల ఛైర్మన్లు అశోక్ హిందూజా, ప్రకాష్ హిందూజా, షోమ్ హిందూజాలతో భేటీ కానున్నారు. అలాగే, శ్యామ్ కో హోల్డింగ్స్ ఛైర్మన్ సంపత్ కుమార్, సీఈఓ, డైరెక్టర్లు వైద్యనాథన్, అశ్విని సంపత్ కుమార్, కొనరాజు గిరిబాబుతో సమావేశమవుతారు. వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఐఐ నేతృత్వంలో జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొననున్నారు.




# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# పేద విద్యార్థికి 50.000 ఆర్థిక సహాయం అందించిన బండారి నర్సప్ప టీచర్.




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. చిట్యాల గ్రామానికి చెందిన ఇందు అనే నిరుపేద అమ్మాయి ఎంబిబిఎస్ సీటు పొందినప్పటికీ డబ్బులేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని పుడమి ఫౌండేషన్, అంబేద్కర్ యువజన సంఘం, వారు నర్సప్ప టీచర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి ఆదివారం రోజు చిట్యాల గ్రామంలో నివసిస్తున్న ఇందు కుటుంబాన్ని కలిసిన బండారి నర్సప్ప టీచర్ 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందించారు. ఈ సందర్భంగా నర్సప్ప టీచర్ మాట్లాడుతూ. పేద విద్యార్థులు డబ్బులు లేని కారణంగా ఉన్నత చదువులు మద్యలోనే వదిలేయవద్దనే ఉద్దేశంతోనే నా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించానని,మరింత మంది దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థిని ఇందు ను ఆదుకోవాలని కోరారు. ఉన్నత చదువులు మాత్రమే సమాజంలో అణగారిన వర్గాలను ఆత్మగౌరవంగా నిలబడుతుందని అన్నారు.. భవిష్యత్తులో ఇందు మంచిగా చదువుకొని సమాజంలో ఆదర్శంగా నిలబడుతూ, మరెంతోమంది పేదలకు సేవచేయాలని అన్నారు. ఇందు కుటుంబ సభ్యుల మాట్లాడుతూ తమ పాప చదువు కోసం ఆర్థిక సహాయం చేసిన నర్సప్ప టీచర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. మద్దిలేటి మానవ హక్కుల కార్యకర్త. పృథ్వీరాజ్. ,మక్తల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు. వేంకటపతి రాజు, పుడమి ఫౌండేషన్ చైర్మన్. వై. చంద్రశేఖర్. డీటీ ఎఫ్ రవికుమార్ కర్ని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, ఆంజనేయులు. చిట్యాల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాల్గొనారు.

# మాగనూర్ పెద్ద చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన నాయకులు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 మాగనూర్ మండలం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 100% సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం సోమవారం రోజు మాగనూర్ మండల కేంద్రం లో మాగనూర్ గ్రామ పెద్ద చెరువులో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం 78000 చేప పిల్లలు వదలడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఏ కాంత్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈ ఆనంద్ గౌడ్ ఎంపీడీవో శ్రీనివాసులు పంచాయతీ సెక్రెటరీ తిమ్మప్ప మత్స్య పరిశ్రమల సహకార సంఘం గ్రామ అధ్యక్షులు %ఆ% జిల్లా డైరెక్టర్ పుంజనూరు ఆంజనేయులు ,జిల్లా డైరెక్టర్ గేట్ హనుమంతు ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్ అనిల్ కుమార్ గ్రామ సొసైటీ ఉపాధ్యక్షులు దండు ఆనంద్ కార్యదర్శి గడ్డం నరేష్ ,డైరెక్టర్ దండు బసవరాజ్, బులిమేని దేవప్ప ,వర్కూర్ ఆంజనేయులు ,వాకిటి శ్రీనివాసులు ,వాకిటి వెంకటయ్య ,పుంజనూరు మహాదేవ్ టప్ప రమేష్ దండు, వంశీ, కోల్పూర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం-కిసాన్ పథకంలో భారీ తనిఖీ డ్రైవ్! 6,000 నిలిపివేతపై ముఖ్య గమనిక




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 3

దేశవ్యాప్తంగా 31.01 లక్షల లబ్ధిదారులు "అనుమానాస్పద" కేసులుగా గుర్తింపు. భార్యాభర్తలు ఇద్దరూ ప్రయోజనం పొందిన 17.87 లక్షల మందిని అనర్హులుగా ప్రకటించారు. మిగిలిన కేసుల ధృవీకరణ త్వరలో పూర్తి చేయమని రాష్ట్రాలకు ఆదేశాలు. ఈ తనిఖీల వల్ల 21వ విడత చెల్లింపులు కొందరికి ఆలస్యం కావచ్చు. ఆధార్ / భూమి / బ్యాంక్ వివరాలు తప్పులేకుండా ఉన్నాయో సరి చూసుకోండి. కొత్తగా నమోదు చేసుకునేవారికి ప్రత్యేక రైతు ఐ.డి. తప్పనిసరి కానుంది.

# మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

చంద్రుగొండ జెడ్పీ హెచ్ ఎస్ లో తాగునీటి శుద్ధి యంత్రం పునరుద్ధరణ నరేంద్ర రాజు దాతృత్వానికి అభినందనల వెల్లువ







నివాస్ న్యూస్ చంద్రుగొండ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రుగొండలో విద్యార్థులు చాలాకాలంగా ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. అదే పాఠశాలలో భౌతిక శాస్త్ర సహోపాధ్యాయురాలు రాజశ్రీ సోదరుడు నరేంద్ర రాజు,తమ తండ్రి సత్యనారాయణ రాజు జ్ఞాపకార్థం తాగునీటి శుద్ధి యంత్రం మరమ్మత్తుల కోసం యాభై ఐదు వేల రూపాయలు విరాళంగా అందించారు. దీంతో పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి శుద్ధి యంత్రం పునరుద్ధరించబడింది. విద్యార్థులందరికీ ఇప్పుడు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. ఈ కార్యక్రమాన్ని నరేంద్ర రాజు బావ,తిరువూరు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రాజు, మరియు చంద్రుగొండ పాఠశాల హెచ్ ఎం ఉప్పుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉ పాధ్యాయులు,గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొని నరేంద్ర రాజు సేవాభావాన్ని అభినందించారు.

# గిరిజన దర్బార్‌లో స్వయం ఉపాధి దరఖాస్తులకే ప్రాధాన్యం : బి. రాహుల్





నివాస్ న్యూస్ భద్రాచలం (జిల్లా ప్రతినిధి హేమశ్రీ )

గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తులు స్వీకరించబోమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ తెలిపారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన గిరిజన దర్బార్‌లో వివిధ గ్రామాల గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించిన ఆయన,అర్హులైన వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పోడు భూముల సమస్యలు,ట్రైకర్ రుణాలు,విద్యుత్ సదుపాయాలు, జీవనోపాధి రుణాలు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలపై గిరిజనులు దరఖాస్తులు సమర్పించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేసి,విడతల వారీగా అర్హులైన వారికి ప్రయోజనాలు అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి,ఏవో సున్నం రాంబాబు,ఏ పీ ఓ పవర్ వేణు,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మినారాయణ,మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయి,ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, జేడీఎం హరికృష్ణ, డి టి ఎల్ టి ఆర్ నాగేశ్వరరావు,ఇతర శాఖల సిబ్బంది మోహన్, భార్గవి, జోగారావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ దిగ్భ్రాంతి



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 3

తెలంగాణ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో 24 మంది మృతి చెందిన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం చాలా బాధాకరం అని తెలిపారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్, కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గోపాల్పూర్ గుడిసె సెంటర్ కు సర్వేకు రాని అధికారులు







హనుమకొండ జిల్లా నవంబర్ 3 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మొంత తుఫాను వల్ల గోపాల్పూర్ గుడిసెలు గేటు తీయకపోవడం వలన అన్ని కాలనీతోపాటు సిపిఎం గుడిసెలు కూడా మునిగినాయి కొట్టుకుపోయాయి కానీ కొంతమంది రాజకీయ బలంతో వారి చుట్టూ తిరుగుతూ అధికారులు సర్వే చేసేవాళ్లను రానీయకుండా అడ్డుపడుతున్నారు అన్ని ప్రాంతాల్లో చెరువులో వేసిన గుడిసెలను హన్మకొండ నగరంలో సర్వే చేస్తున్నారు కానీ గోపాల్పూర్ లో గత నాలుగు సంవత్సరాలు నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్నటువంటి రేణుక ఎల్లమ్మ కాలనీవాసులు టీఎన్జీవోస్ కాలనీ పోచమ్మ గుడి ఆంజనేయ గుడి సెంటర్ వాసులు సర్వే చేయట్లేదు పేదల పట్ల కక్షపూరితంగా ఉన్నటువంటి విషయం అర్థమవుతుంది గోపాల్పూర్ చెరువును దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్న వాళ్లు రాజకీయ ముసుగులో అడ్డుపడుతున్నారు ఉన్నత కుటుంబాలను మాత్రమే సర్వే చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగం రాజకీయాలకు తావు ఇవ్వకుండా సర్వే చేయాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తుంది. లేనియెడల మునిగిపోయిన ఇల్లు కొట్టుకపోయినా గుడిసె వాసులతో కలెక్టర్ ఆఫీస్ కి వెళ్ళవలసి ఉంటుందని అన్నారు అన్ని డిపార్ట్మెంట్లు సహకరించి పేదలను ఆదుకోవాలని ఈరోజు కూలిపోయిన గుడిసెల సెంటర్ ను సందర్శించి వారికి మనో ధైర్యం ఇచ్చారు గేట్లు ఎత్తకుండా కాలనీలను ముంచినటువంటి వారి పట్ల ప్రజలు రాజకీయ ముసుగులో నాటకమాడే నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని ఉంటే ప్రమాదం జరిగేది కాదని అన్నారు ఈ పర్యటనలో భాగంగా సిపిఎం హనుమకొండ మండల పశ్చిమ కార్యదర్శి వి వీరన్న మండల కమిటీ సభ్యులు వి రాజు రమేష్ రాధిక ఇతర ప్రజా సంఘాల నాయకులు సాంబన్న సబిత పద్మ లాలు బిల్ కిస్ స్వప్న మానస మంజుల సమ్మయ్య మల్లమ్మ సురేష్ పాల్గొన్నారు...

# ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు, (105) దరఖాస్తులు స్వీకరించారు...





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 3 మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు, (105) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కో చేనేత కుటుంబానికి రూ.20 వేలు ఇవ్వాలి

తాడేపల్లి రూరల్ : మొంథా తుపాను కారణంగా పనులు కోల్పోయిన చేనేత కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చేనేత కుటుంబానికి రూ. 20 వేలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కుంచనపల్లిలోని కార్యాలయంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవితను సోమవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. బాలృష్ణ మాట్లాడుతూ చేనేత కుటుంబాలకు ఇప్పటికే సరిగా పనుల్లేక ఇబ్బందులు పడుతుంటే, తుపాను వల్ల పూర్తిగా పనుల్లేకుండా పోయాయని అన్నారు. పడుగు, మగ్గం నష్టపోయిన ప్రతి కుటుంబానికి నష్టం అంచనా వేసి పరిహారం అందించాలన్నారు. చేనేత సొసైటీలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 203 కోట్ల బకాయిలను, థ్రిఫ్ట్ ఫండ్ వెంటనే చెల్లించాలని కోరారు.




## ప్రత్యేక ప్రచార కార్యక్రమం 5.0లో భాగంగా అన్నిపాఠశాలలను శుభ్రంగా ఉంచాలి : అదనపు కలెక్టర్ విద్యా చందన






**నివాస్ న్యూస్ పాల్వంచ రూరల్**

పాల్వంచ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కరకవాగు, యానంబైలు పాఠశాలలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విద్యా చందన సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కరకవాగు పాఠశాలలో 110 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ కేవలం 69 మంది మాత్రమే హాజరయ్యారని, విద్యార్థుల హాజరు శాతం 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంజూరైన మరుగుదొడ్ల నిర్వహణ నిధులను వినియోగించి వెంటనే ఉపయోగంలోకి తేవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా పాఠశాల గదుల్లో ఉన్న స్క్రాప్‌ను మున్సిపాలిటీ ద్వారా తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, తరగతి గదులను వినియోగంలోకి తేవాలని ఆమె అన్నారు.ప్రయోగశాలను విద్యార్థులు ఉపయోగించేలా సక్రమంగా నిర్వహించాలన్నారు. పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు,గడ్డిని స్థానిక మున్సిపాలిటీ సిబ్బంది ద్వారా శుభ్రం చేయించాలని ఆదేశించారు. కంప్యూటర్ గదిని తరచుగా వినియోగిస్తూ,విద్యార్థులకు శాస్త్ర సంబంధిత అంశాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. యానంబైలు పాఠశాలను సందర్శించిన సందర్భంగా శిథిలావస్థలో ఉన్న రెండు గదులను తొలగించేందుకు ప్రతిపాదన పంపాలని, వంటమందిరం దెబ్బతిన్న కారణంగా వంట ఇతర సురక్షిత ప్రదేశంలో చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు పరిశీలించిన ఆమె, విద్యార్థులు భోజనం డైనింగ్ హాల్లో చేసే విధంగా చూడాలని సూచించారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వంటశాల నిర్మాణానికి సంబంధించిన నిధుల వివరాలు, పనులు ఆగిన కారణాలను జిల్లా కార్యాలయానికి నివేదించాలన్నారు. వినియోగంలో లేని మరుగుదొడ్లను వెంటనే మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తేవాలని ఆమె సూచించారు. యానంబైలు ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఒకే రోజు గైర్హాజరు కావడంపై కారణాలు వివరించాలన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన సాధారణ మరియు ఔషధ మొక్కలు ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. ఈ సందర్శనలో పాల్వంచ మండల అభివృద్ధి అధికారి భాస్కర్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త సైదులు, పాఠశాల హెచ్ ఎం ప్రకాశ్ కుమార్,పుల్లారావు,సహాయ ప్రాజెక్టు అధికారి రంగ, ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## భూచర జీవరాసులపై కరుణా భావంతో ఉండాలి: కిన్నెరసాని ఉపాధ్యాయులు సతీష్ కుమార్



**నివాస్ న్యూస్ పాల్వంచ ( జిల్లా ప్రతినిధి హేమశ్రీ )**

ఇంటి వాకిలిలోకి వచ్చిన తాబేలును ప్రేమతో తిరిగి నీటిలోకి వదిలిన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని సైన్స్ ఉపాధ్యాయుడు సతీష్ కుమార్ మానవతా దృష్టికి నిలువుటద్దంగా నిలిచారు. తాబేలును ఎలాంటి హాని జరపకుండా జాగ్రత్తగా ఎత్తుకుని సమీపంలోని కిన్నెరసాని జలాశయంలో వదిలారు.జీవాల పట్ల కరుణా భావంతో చేసిన ఈ చర్య స్థానికుల్లో ప్రశంసలు పొందుతోంది. పర్యావరణ సంరక్షణ, జీవరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సతీష్ కుమార్ ఆచరణ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పాఠశాల సిబ్బంది అన్నారు.

## రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన ఘోర ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 3**

ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం చాలా దురదృష్టకరంలి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి గాయపడ్డ ప్రయాణికులు త్వరగా కోలుకోవాలి - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: పవన్ కల్యాణ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 3**

కార్తిక మాసం రద్దీకి తగిన విధంగా ఆలయాల వద్ద ఏర్పాట్లు అవసరం

ప్రముఖ క్షేత్రాలు అన్నవరం, పాదగయ పిఠాపురం, పంచారామం, సామర్లకోటతోపాటు ఇతర ఆలయాల్లో ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం దేవాదాయ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలి: పవన్ కల్యాణ్

## అనంతపురం వివాదాస్పద ఓబుళాపురం మైనింగ్ గనుల్లో డ్రోన్ సర్వే.



**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 3**

డి.హిరేహాళ్ మండలం సిద్ధాపురం పరిధిలోని గనుల్లో డ్రోన్ సర్వే. డ్రోన్ ప్లే ద్వారా 68.5 హెక్టార్లలో డ్రోన్ సర్వే చేసిన అధికారులు.

## మంజీ మళ్లీ సత్యేంద్ర భయ్యాదే..

న్యూఢిల్లీ: బీహార్ ఎన్నికల్లో ఈసారి కూడా మంజీ అసెంబ్లీ స్థానాన్ని సిపిఎం అభ్యర్థి సత్యేంద్ర భయ్యాదేనని అక్కడి ప్రజలు అంటున్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే అక్కడికి చేరుకునే వ్యక్తి ఎమ్మెల్యే సత్యేంద్ర యాదవ్ అని స్థానికులు చెబుతున్నారు.బీహార్ రాష్ట్రంలోని సరణ్ జిల్లాలో మంజీ స్థానానికి పోటీ చేస్తున్న ఆయన ప్రజలకు ప్రశ్నలు వేస్తూ వినూత్న ప్రచారం చేస్తున్నారు. 'మన దేశానికి రావాల్సిన ఫ్యాక్టరీలను గుజరాత్‌కు తీసుకెళ్లిన వారు మీ స్నేహితులా లేక శత్రువులా?' అని లెజువారా గ్రామంలో జరిగిన ప్రజా సభలో డాక్టర్ సత్యేంద్ర యాదవ్ అక్కడికి వచ్చిన జనసమూహాన్ని అడిగారు. 'వారు మా శత్రువులు!' అని వెంటనే సమాధానం ఏకగ్రీవంగా ఉంది. 'రాజ్యాంగాన్ని నాశనం చేసేవారు.. అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసేవారు.. మీ స్నేహితులా? అని అభ్యర్థి తదుపరి ప్రశ్న. 'లేదు వారు.. ప్రజలకు శత్రువులు' అని స్థానికులు స్పందించారు. మంజీలో సిపిఎం సిట్టింగ్ ఎమ్మెల్యే సత్యేంద్ర యాదవ్ స్థానికులను ఓట్ల కోసం విజ్ఞప్తి చేస్తున్న తీరు ఇది.

# అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్టు

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్.




నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా పోలీస్ ప్రత్యేక చర్యలో భాగంగా, గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, 12.4 కిలోల గంజాయి, రూ.10,000 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 2 మోటార్సైకిళ్లు స్వాధీనం చేసుకుని 10 మంది నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ పత్రిక సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు.

కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో తేది:02-11-2025న మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో కృష్ణ మండలంలోని కున్ని గ్రామ శివారులో ఎస్ఐ %నవీ% నవీద్, కృష్ణ పోలీసులు వాహనల తనిఖీల చేస్తుండగా ఈ తనిఖీల్లో రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించగా, వారి వద్ద సంచిలో గంజాయిని అక్రమంగా నారాయణపేట జిల్లాకు రవాణా చేస్తున్నట్లు తెలిసిందని అట్టి వారిని విచారంగా కొంత సమాచారం మేరకు వెంటనే పోలీసు బృందం కృష్ణ రైల్వే స్టేషన్ వద్ద మరో ఐదుగురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని అట్టి విచారణలో నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్ మరియు కర్ణాటక రాష్ట్రంలోని యాదగిర్ జిల్లాల నుండి గంజాయిని రవాణా చేసి తెలంగాణ రాష్ట్రంలో చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. తదుపరి విచారణలో, నిందితులంతా గత రెండుసంవత్సరాలుగా అంతర్ రాష్ట్ర ముఠాగా ఏర్పడి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తేలిందనీ నిందితుల్లో ఒకరైన సుఫియాన్ షాకు నారాయణపేటలో గతంలో నమోదైన కేసులో ప్రమేయం ఉన్నట్లు తెలిసిందని అట్టి నిందితులను విచారించగా వారి వద్ద నుండి 12.4 కిలోల గంజాయి, 2 మోటార్సైకిళ్లు, 10,000 వేల రూపాయల నగదు,

10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అట్టి నిందితులందరినీ న్యాయస్థానం ముందు హాజరుచేసి జ్యుడీషియల్ రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.


నిందితుల వివరాలు:

1. సయ్యద్ అజార్ అలీ నారాయణపేట
2. మొహమ్మద్ సుఫియాన్ షా నారాయణపేట
3. కనిగిరి విశాల్ నారాయణపేట
4. ఉమేష్ యాదగిర్, కర్ణాటక.
5. సోనియా. యాదగిరి, కర్ణాటక.
6. లల్లన్ యాదగిర్, కర్ణాటక
7. సమీర్ సయ్యద్ యాదగిర్, కర్ణాటక
8. తుకారాం సోలాపూర్,మహారాష్ట్ర
9. సమీర్ సోలాపూర్, మహారాష్ట్ర
10. అక్షయ్ సోలాపూర్, మహారాష్ట్ర.

గంజాయి స్మగ్లింగ్, రవాణా, విక్రయం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొన్న అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాంమని ఎస్పీ హెచ్చరించారు.

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పారదర్శకంగా నిర్వహిస్తున్న చేప పిల్లల జారవిడుత కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు...






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 3 మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పారదర్శకంగా నిర్వహిస్తున్న చేప పిల్లల జారవిడుత కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.సోమవారం సచివాలయం నుండి చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పై మంత్రి జిల్లా కలెక్టర్లతో మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతా పార్టీలకతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులతో చేప పిల్లల జారవిడుత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. రాష్ట్రమంతటా ఈ నెల 20 తారీకు వరకుఈ చేప పిల్లల జారవిడుత కార్యక్రమం పూర్తి కావాలని అందుకు జిల్లా మత్స్య శాఖాధికారులతో కలిసి కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం టి-మత్స్య ఆప్ ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పెంపకమే కాకుండా ఉత్పత్తి కూడా అత్యంత ప్రాధాన్యమైనదని అన్నారు. వరి సాగులో దేశంలోనే తెలంగాణా ముందున్నట్లుగా చేపల పెంపకం, ఉత్పత్తిలో కూడా ముందుండేలా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ స్థలాలలో, జలాశయాల పరిసరాలలో ఫిష్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో కూడా చేపలు అందించే ఆలోచనలోరాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. చేపల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా చేపల రైతులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,జిల్లామత్స్యశాఖాధికారిసుకీర్తన, పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ ముందుకు వచ్చింది

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 3**

కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ ముందుకొచ్చింది. అక్షయపాత్ర పౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ని కలిసి నవంబర్ 14వ తేదీన కొడంగల్ లో నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ కిచెన్ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు వీలుగా కొడంగల్ సమీపంలోని ఎన్కేపల్లిలో రెండెకరాల విస్తీర్ణంలో అక్షయపాత్ర ఫౌండేషన్ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్ నిర్మించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనానికి ఒక్కో విద్యార్థికి రూ.7 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. నాణ్యమైన భోజనం తయారు చేసి అందించేందుకు అక్షయ ఫౌండేషన్ దాదాపు రూ.25 వరకు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం చెల్లించే నిధులకు అదనంగా అయ్యే ఖర్చును అక్షయ పాత్ర ఫౌండేషన్ భరిస్తుంది. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధుల సాయంతో ఈ పథకం అమలుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. గత ఏడాది డిసెంబర్ నుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్



అందించే పథకం విజయవంతంగా అమలవుతుంది. 312 పాఠశాలల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజు ఉదయాన్నే అల్పాహారం అందిస్తున్నారు. అన్ని గ్రామాల్లో పిల్లలు, తల్లిదండ్రుల నుంచి ఈ పథకానికి మంచి స్పందన వచ్చింది. ఈ పథకం దేశంలోనే అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

## ఎమ్మెల్యే సిసి కళ్యాణ్ దంపతుల కుమార్తె అన్నప్రసన్న కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం నివాస్ న్యూస్ నవంబర్ 3**

భద్రాచలం వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే సిసి కళ్యాణ్ దంపతుల కుమార్తె అన్న ప్రసన్న వేడుకలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , సతీమణి ప్రవీణ ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లలితమ్మ దేవి ని దర్శించుకున్న పసుపులేటి పవన్ కుమార్ అభిమాని పసుపులేటి వినోద్

ఉమ్మడి కడప జిల్లా నివాస్ న్యూస్

రెండొవ కార్తీక సోమవారం నాడు తన స్నేహితుడు చిన్న వీరయ్య ఇరువురు స్నేహితులు కలిసి కడప లో అతి పెద్ద గుడి లలితమ్మ దేవి గుడి ఈ రూపంలోని పార్వతి దేవత ధైర్యం మరియు ప్రతికూలతపై విజయంతో ముడిపడి ఉంది ఆమెను పూజించడం వల్ల భక్తులకు సామరస్యం మరియు వివాహ అవకాశాలు లభిస్తాయి కాత్యాయని దేవి బృహస్పతి గ్రహాన్ని పరిపాలిస్తుందని నమ్ముతారు. జగన్మాత ఆవీర్భవాన్ని గురించి పురణాల్లో ఎన్నో గాధలున్నాయి సప్తశతి రెండవ అధ్యాయంలో ఆమె అవతార గాథ అనేక సంకేతార్ధాలలో కానవస్తుంది. దేవదానవుల యుద్ధం నూరేళ్ళపాటు సాగింది ఆ యుద్ధంలో దేవతలు పరాజితులయ్యారు నిలువ నీడలేని వారు త్రిమూర్తుల నాశ్రయించారు స్థితికారకుడైన శ్రీ మహా విష్ణువు దేవతల దుస్థితిని చూసి కోపించాడు అతని ముఖం నుండి క్రోధం వెలువడి కొద్ది సేపట్లో మహోజ్వలంగా వెలగసాగింది ఆ మహాద్భుత శక్తిని చూచి బ్రహ్మ రుద్రులు తల్లడిల్లి పోయారు శృతిలయ శక్తులు జ్వాలారూపంలో వెలువడ్డాయి తమ అంతశ్శక్తి తేజోరూపంలో బహిర్గతం కావడంతో త్రిమూర్తులు శక్తిహీనులయ్యారు కాని కోపతప్తులుగా వున్నారు త్రిమూర్తుల నుండి వెలువడిన తేజశ్శక్తి, అగ్ని పర్వతంలా విజృంభించి సమస్త విశ్వాన్ని ఆక్రమించింది ఆ చిచ్ఛక్తి మాతృరూపం దాల్చింది మహామాత తేజఃపుంజాలు లోకమంతటినీ కాంతిమంతం కనిపించాయి దేవతలు ముగ్దులై లోకమాత నవలోకించి 'హే జగజ్జననీ అంటూ కేలుమోడ్చారు వాత్సల్యపూర్ణమైన ఆమె ప్రసన్నవదనం నిరాశా నిస్పృహలను పటాపంచలు చేసింది త్రిమూర్తుల దివ్యశక్తులను పుణికి పుచ్చుకొని ఆవిర్భవించిన జగన్మాత ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి



క్రియాశక్తి స్వరూపిణిగా త్రిగుణాత్మికగా స్తుతింపబడింది పరమేశ్వరుని శుద్ధ మంగళ స్వరూపం ఆమె ముఖంలో వికసించి ఆ తల్లి శుద్ధ మంగళ స్వరూపిణీ అయ్యింది ఆమె అనంత బాహువులు విష్ణువు యొక్క మహాశక్తి సంకేతాలయ్యాయి విశ్వస్థితి కారకములగు ఆ హస్తములు శిష్టరక్షణకు ప్రతీకలు పూర్ణచంద్ర స్వరూపముగల ఆమె స్తనద్వయం మానవునికి అవసరమైన భౌద్ధిక, ఆధ్యాత్మిక క్షీరపానమును సమకూర్చుచున్నాయి. ఆమె పాదద్వయం బ్రహ్మ సృష్టశక్తి సంకేతం అనంత చలనము సూచించు జీవచైతన్యం ఆమె త్రిలోచన సూర్యచంద్రాగ్నులు ఆమె త్రినేత్రాలు ఒక కన్ను విశ్వ జీవనాధారం మరొకటి విశ్వసౌందర్య పత్రిక ఆమె కనుబొమలు ఉదయ సంధ్య సంకేతాలు త్రిశక్త్యాత్మికా విశ్వస్వరూపిణీ జగజ్జననీ ఆమెయే చండీ దుర్గా కాళీ మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వత

# చేపలను ప్రజలు ఆహారంలో భాగస్వామ్యం చేసుకునేలా ప్రచార ప్రణాళికలు రూపొందించండి : మంత్రివర్యులు.వాకిటి శ్రీహరి

నివాస్ న్యూస్ ప్రతినిధి. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రభుత్వం 123 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం జరిగిందిలి నవంబర్ చివరికల్లా చేపపిల్ల చెరువుకు చేరాలి గత ప్రభుత్వ హయంలో చేపపిల్లల పంపిణీలో అవకతవకలు జరిగాయి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మరియు ప్రతి వారం ఇందుకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక అందజేయాలి



హైదరాబాద్:.మాంసం భుజించడంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ చేపలను భుజిచడంలో వెనుకబడి ఉందని చేపల భుజించడం వల్ల జరిగే ఆరోగ్యపరమైన లాభాలపై విస్తృత ప్రచార ప్రణాళికలు రూపొందించండని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం నాడు డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో చేపపిల్లల పంపిణీపై 32 జిల్లాల కలెక్టర్లు, మత్స్య శాఖ అధికారులతో మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ నవంబర్ చివరికల్లా చేపపిల్లల పంపిణీ పూర్తి కావాలి. అందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధులను కలుపుకొని పంపిణీ చేసేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, గత ప్రభుత్వ హయంలో చేప పిల్లల పంపిణీలో అక్రమాలు జరిగాయి. మత్స్యశాఖపై ఉన్న అభియోగాన్ని మార్చేందుకు ప్రతి చెరువు వద్ద చేపపిల్లల పంపిణీ వివరాలు తెలిసేలా సైన్ బోర్డు ఏర్పాటు చేయాలి, చేప పిల్లల పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం నియమ నిబంధనలు అనుగుణంగా టి మత్స్య యాప్లో అప్లోడ్ చేయాలి. కృష్ణా, గోదావరి జీవనదులు, గొలుసు కట్టు చెరువులు ఉన్న ప్రాంతం మనది, చేపల ఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఉత్పత్తితో పాటు మార్కెటింగ్ సదుపాయం పెంచాలి. ప్రతి నియోజకవర్గంలో ఫిష్ రిటైల్ అవుట్ లెట్ మార్కెట్ కోసం ప్రభుత్వ స్థలాలను కలెక్టర్లు కేటాయించాలి. మాంసం భుజించడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ చేపలను భుజిచడంలో వెనుకబడి ఉంది. చేపల భుజించడం వల్ల జరిగే ఆరోగ్యపరమైన లాభాలపై విస్తృత ప్రచార ప్రణాళికలు రూపొందించండి. వివిధ రాష్ట్రాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో చేపల వంటకం అమలును పరిశీలిస్తున్నాము తెలంగాణ రాష్ట్రంలో అమలుపై సిఎం రేవంత్ రెడ్డి తో చర్చ చేస్తామని తెలిపారు. చేప పిల్లల పంపిణీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మరియు ప్రతి వారం ఇందుకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్, ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల, అడిషనల్ డెరైక్టర్ శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు

# వెయిట్ లిఫ్టింగ్ పోటీలో జమ్మికుంట విద్యార్థికి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం.

## హెచ్.ఎం. అండ్ పాఠశాల సిబ్బంది ప్రశంసల వెల్లువ.






ఇటీవల ఎస్.జి.ఎఫ్. క్రీడలు మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ లో నిర్వహించిన క్రీడా పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి కె. సాయి శ్రీనిత్ (తొమ్మిదవ తరగతి) విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో రెండవ స్థానం లో బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ (బాలురు) ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఆటల కు నిలయంగా మారాయి. పాఠశాలలో క్రీడా నైపుణ్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయని పేర్కొన్నారు. కృత్యాలు, ప్రయోగాలు, అన్వేషణల ద్వారా నేర్చుకోవడమే విద్య. క్రీడా విద్య ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసే దిశగా పిడి (ఫిజికల్ డైరెక్టర్) మేడం ఎం. ప్రేమలత కృషి చేశారు. స్పోర్ట్స్ కోటాలో కూడా విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు సిబ్బంది వి.సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, సమ్మయ్య, ప్రభాకర్, యం.శ్రీనివాస్ యేసుమని, వనజ, జ్యోతి, లక్ష్మీ, ఎం.స్వామి, కె. సంపత్, డి.వరదరాజు, రాం. రాజయ్య తదితరులు విద్యార్థి (సాయి శ్రీనిథ్) కి ప్రశంసలు (అభినందనలు) తెలిపారు.

# మంత్రి సీతక్కకు ప్రతిష్మాత్మక 'వి వి జి ఎఫ్' సదస్సుకు ఆహ్వానం

హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 3 పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిహొడాక్టర్ దనసరి అనసూయ సీతక్కకు అంతర్జాతీయ స్థాయి మహిళా నాయకత్వ వేదికహొ'వైటల్ వాయిసెస్ గ్లోబల్ ఫెలోషిప్ (వి వి జి ఎఫ్)'హొసదస్సుకు ప్రత్యేక ఆహ్వానం అందింది. ప్రపంచవ్యాప్తంగా మహిళా నాయకత్వం, సామాజిక మార్పు, ప్రజా సేవా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న నాయకులను ఈ సదస్సుకు ఆహ్వానిస్తారు. మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం సీతక్క చేసిన కృషిని గుర్తిస్తూ నిర్వాహకులు ఈ గౌరవాన్ని అందించారు. ఈ నేపద్యంలో మంత్రి సీతక్క నెదర్లాండ్స్ కి ఆదివారం




నాడు చేరుకున్నారు. నెదర్లాండ్స్ లో జరుగుతున్న ఈ సదస్సులో ప్రపంచంలోని పలు దేశాల మహిళా నాయకులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా నెదర్లాండ్స్ కి చేరుకున్న సీతక్క తెలంగాణలో అమలవుతున్న మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాలను, గ్రామీణ అభివృద్ధి చర్యలను అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు.

# యుకె ఏపీకి పెట్టుబడులు ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు సమావేశాలు


ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 3

లండన్ లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్డ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ లండన్ లో అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు సంస్థగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని ఆహ్వానించిన సీఎం చంద్రబాబు. అమరావతి, విశాఖలలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని వివరించిన సీఎం. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేసిన సీఎం. 160 గిగావాట్లు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని తెలిపిన సీఎం చంద్రబాబు. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు



వివరించిన ముఖ్యమంత్రి. ఈ రంగంలో ఏపీ నిర్దేశించుకున్న మన లక్ష్యాలను వివరించిన ముఖ్యమంత్రి. రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన ముఖ్యమంత్రి.

# రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక జూమ్ సమావేశం



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 3

సమావేశంలో పాల్గొన్న స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , జేటీసి లు , డీటీసీలు ,ఇతర రవాణా శాఖ అధికారులు.. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి ... ప్రమాదాలు జరగకుండా రవాణా శాఖ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.. ఈరోజు జరిగిన ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డు డివైడర్ లేకపోవడం వల్ల ప్రమాదం జరిగింది.. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది.. వాహనాల స్పీడ్ లాక్ ఎంత వరకు అమలవుతున్నాయి చూడాలి.. దానిని బ్రేక్ చేస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి రవాణా శాఖ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ సీరియస్ గా యాక్టివ్ గా ఉండాలి.. ఘటన జరిగినప్పుడు దాడులే కాదు నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలి.. రవాణా శాఖ గౌరవాన్ని ప్రజల్లో ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలి అందరూ ఎఫెక్టివ్ గా పని చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు రవాణా శాఖ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను కంట్రోల్ చేయవచ్చు.. ప్రజలకు వేధింపులు లేకుండా రవాణా శాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలి.. రవాణా శాఖ లో కొత్తగా వచ్చిన ఉద్యోగులకు సీనియర్లు సమన్వయం చేసుకుంటూ పని చేయాలి టిప్పర్ లారీలు ఇసుక, డస్ట్ తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్ కప్పుకొని తీసుకోవాలి.. డీటీసీ ,ఆర్టీవో లు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షణ చేయాలి గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ధ్యానం తరలింపుకు ఉపయోగించే వాహనాలపై వేధింపులు వద్దు కమర్షియల్ వాహనాలు , ప్రయాణికులను తరలించే వాహనాలు , మైన్స్ మినరల్స్ తరలించే వాహనాల్లో నిబంధనలు పాటించని వాహనాల్లో భారీ పెనాల్టీ తో పాటు కఠినచర్యలు తీసుకోవాలి.. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు అందులో కార్గో సరుకులు తరలించిన కఠినంగా వ్యవహరించాలి .. స్కూల్ బస్ ఫిట్నెస్ , హైర్ బస్ ఫిట్నెస్ ,ట్రక్కులు ,టిప్పర్ లు లారీలు వాటి ఫిట్నెస్ ఫర్మిట్ లపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి.. వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి.. దాని కన్నా ముందు ప్లాన్ ఆఫ్ యాక్షన్ అమలు చేయాలి..

# ముగ్గురు కూతుర్లను బస్టాప్ దగ్గర డ్రాప్ చేసిన తండ్రి.. కొన్ని గంటల్లోనే శవాలుగా కన్నోళ్ల కళ్ల ముందు..

నివాస్ న్యూస్ ప్రతినిధి

చేవెళ్ల: ఈ ముగ్గురు యువతులు హైదరాబాద్?లో చదువుకుంటున్నారు. వీకెండ్ కావడంతో ఇంటికి వెళ్లారు. కాలేజ్?కి వెళ్లేందుకు ఈరోజు తెల్లవారుజామున సొంతూరు అయిన వికారాబాద్ జిల్లా యాలాల మండలం పేర్కంపల్లి గ్రామం నుంచి హైదరాబాద్?కు బయల్దేరారు. ముగ్గురిని తండ్రి బస్టాప్ వద్ద డ్రాప్ చేశాడు. దగ్గరుండి మరీ బస్ ఎక్కించాడు. ముగ్గురు కూతుర్లు తండ్రికి సంతోషంగా Bye చెప్పారు. కానీ.. అవే ఈ ముగ్గురు కూతుర్లు పలికే చివరి మాటలు అవుతాయని ఆ కన్న తండ్రి కలలో కూడా అనుకోలేదు. నవ్వుతూ సరదాగా వెళ్లిన ముగ్గురు కూతుర్లు ఆ తల్లిదండ్రులకు మృతదేహాలుగా కనిపించారు. కన్న వాళ్లు ఈ బాధ భరించలేక గుండెలవిసేలా రోదించారు. ముగ్గురమ్మాయిల




ఫ్రెండ్స్ విషాదంతో విలపించారు. మీర్జాగూడ బస్సు ప్రమాద ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చనిపోయిన సంగతి తెలిసిందే. ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన ముగ్గురిని నందిని, సాయి ప్రియ, అనూషగా పోలీసులు గుర్తించారు. ఈ అమ్మాయిల సొంతూరు వికారాబాద్ జిల్లా యాలాల మండలం పేర్కంపల్లి గ్రామం. ఈ అమ్మాయిల తండ్రి ఎల్లయ్య గౌడ్ ప్రైవేట్ ట్రావెల్స్ నడుపుతున్నాడు. చనిపోయిన ఈ ముగ్గురు అమ్మాయిల్లో ఇద్దరు డిగ్రీ చదువుతున్నారు. పెద్దమ్మాయి ఎంబీఏ చదువుతోంది. ఈ ముగ్గురు అమ్మాయిలకు మరో అక్క ఉంది. ఆమెకు ఇటీవలే పెళ్లైంది. సొంతూరు నుంచి హైదరాబాద్ కు బస్సులో వెళుతుండగా ఈ ముగ్గురు అక్కాచెల్లెళ్లను ఇలా మృత్యువు టిప్పర్ రూపంలో కబళించింది.

# నష్టం జాబితాలో కౌల్దార్ల పేర్లు రాయండి

పల్నాడు జిల్లా : సాగుదారులలో 70 శాతం పైగా ఉన్న కౌలురైతులను ఆదుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఎపి కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రామారావు, వై.రాధాకృష్ణ విమర్శించారు. కౌలురైతుల అన్నదాత సుఖీభవ పెట్టుబడి సహాయం ఒకేసారి అందజేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంఘం ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించగా ఈ అంశాలపై నాయకుల సమక్షంలోనే వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. కౌలురైతు గుర్తింపు కార్డున్న వారికి అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల పెట్టుబడి సాయం వస్తుందని, లబ్ధిదార్ల పేర్లను రైతుసేవా కేంద్రాల వద్ద త్వరలోనే ప్రదర్శిస్తామని వ్యవసాయ శాఖ జెడి చెప్పారు. పంటలు నష్టపోయిన వారిలో కౌలురైతులుంటే నష్టం అంచనా జాబితాల్లో వారి పేర్లను నమోదు చేసి సచివాలయాల్లో ప్రకటించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రకటన ప్రకారం ఈనెల 8వ తేదీతో ఈ-క్రాప్ నమోదు పూర్తవుతుందని, అయితే రబీ సీజన్ ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్న దృష్ట్యా గడువును పెంచాలని కోరారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 9.8 లక్షల కోట్ల పెట్టుబడుల కోసం 410 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుంది

**నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సెల్ పార్టనర్షిప్ సమ్మిట్‌లో**
**"సెల్ పార్టనర్షిప్ అనేది ప్రజలు, ప్రభుత్వం, పరిశ్రమల మధ్య త్రిముఖ భాగస్వామ్యం" – నారా లోకేష్**
**సమ్మిట్‌లో పాల్గొననున్న కేంద్ర మంత్రులు: నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, అశ్విని వైష్ణవ్ తదితరులు**
**45 దేశాల నుండి 300 విదేశీ ప్రతినిధులు, –20 సభ్య దేశాల ప్రతినిధులతో సహా 72 అంతర్జాతీయ ప్రసంగకర్తలు హాజరు**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 3

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ రోజు ప్రకటించింది: రాబోయే నవంబర్ 14–15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న CII పార్టనర్షిప్ సమ్మిట్‌లో 410 అవగాహన ఒప్పందాలు (MoUs) కుదుర్చుకోనున్నారు. వీటి ద్వారా ?9.8 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 7.5 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయి. ఈ సమ్మిట్ ప్రజలు, ప్రభుత్వం, కార్పొరేట్లు అనే త్రిముఖ భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. అభివృద్ధిని అవకాశాలతో, సమాన సమృద్ధితో కలిపే వేదికగా ఇది పనిచేయనుంది. రాష్ట్ర ఐటీమంత్రి నారా లోకేష్, ఈ సమ్మిట్‌ను రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి, యువత సాధికారతకు నాంది అని పేర్కొన్నారు. రాష్ట్రం 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో, ప్రతి ప్రాంతానికి వికేంద్రీకృత అభివృద్ధి అందించే దిశగా ముందుకెళ్తుందని తెలిపారు.

నారా లోకేష్ ఈ సందర్భంగా "Companies that choose speed, choose Andhra Pradesh" అనే ట్యాగ్‌లైన్‌ను ఆవిష్కరించారు.

ఐటీ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ

"ఈ సమ్మిట్ మా ప్రజలు, మా ప్రభుత్వం, భవిష్యత్ దృష్టితో ఉన్న పరిశ్రమల మధ్య భాగస్వామ్యం. ప్రతి ఎం ఓ యు అంటే మా యువత కలలకు ఒక నిబద్ధత. ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం అంటే వేగం, నమ్మకం, అవకాశాన్ని, తెలుగు గర్వాన్ని, గ్లోబల్ లీడర్‌షిప్‌ను ఎంచుకోవడమే" అని అన్నారు.

సమ్మిట్ ముఖ్యాంశాలు

410 ఎం ఓ యు.లు, ?9.8 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు.

2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు పునాది రాళ్లు, 2.5 లక్షల ఉద్యోగాలు.

మొత్తం 48 సెషన్లు – 1 ప్లీనరీ, 27 టెక్నికల్, 3 స్టాండలోన్, 11 రాష్ట్ర-ప్రత్యేక సెషన్లు.

300 విదేశీ ప్రతినిధులు, 45 దేశాల నుండి పాల్గొననున్నారుబీ 72 అంతర్జాతీయ ప్రసంగకర్తలు.

పాల్గొనబోయే ప్రముఖులు:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్,

వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్,

విమానయాన మంత్రి రామ్ నాయుడు,

రైల్వే/ఇన్ఫర్మేషన్ / బ్రాడ్‌కాస్టింగ్/ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్విని వైష్ణవ్,

మహిళా అభివృద్ధి మంత్రి అన్నపూర్ణా దేవి,

స్వతంత్ర బాధ్యతలతో ఉన్న కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్.

త్రిముఖ భాగస్వామ్యం – ప్రజలు, ప్రభుత్వం, పరిశ్రమలు

ఈ సమ్మిట్ రాష్ట్ర ప్రజలు, ప్రభుత్వం, పరిశ్రమలు కలిసి ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలు సృష్టించే వేదికగా రూపుదిద్దుకుంది.

ప్రతి. ఎం ఓ యుమరియు ప్రాజెక్ట్ యువతకు అవకాశాలు, నైపుణ్యాలు, ఉపాధి, వ్యాపారావకాశాలు కల్పించే దిశగా కట్టుబడి ఉంది.

16 నెలల్లో పెట్టుబడుల ఊపు నారా లోకేష్ వివరాలు

గత 16 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన పెట్టుబడి విజయాలను ఐటీమంత్రి




వివరించారు:

ArcelorMittal: 1.5 లక్షల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌బీ 14 నెలల్లో ఫాస్ట్ ట్రాక్ అనుమతులు.

గూగుల్: సుమారు ?15 బిలియన్ పెట్టుబడి /విశాఖలో డేటా – ఏ ఐహబ్‌బీ భారతదేశంలోనే అతిపెద్ద ఎఫ్డిఐ ప్రాజెక్ట్‌లలో ఒకటి.

బిపిసిఎల్: ?1 లక్ష కోట్ల రిఫైనరీ పెట్టుబడి.

ఎన్ టి పిసి: ?1.65 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రజన్ హబ్.

భారతదేశ టాప్ 10 సోలార్ తయారీ సంస్థల్లో 5 సంస్థలు ఆంధ్రప్రదేశ్‌ను తమ స్థావరంగా ఎంచుకున్నాయి.

ఎందుకు కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌ను ?

వేగం. ప్రతిపాదన నుండి ప్రాజెక్టు ప్రారంభం వరకు అత్యంత వేగవంతమైన ప్రక్రియ, సింగిల్–విండో సిస్టమ్, సమయపాలిత అనుమతులు.

నాయకత్వం సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు.

కేంద్ర అనుసంధానం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం – సంస్కరణలు, కనెక్టివిటీ, పోటీ శక్తి పెంపు.

ఉత్తమ ప్రతిభ యువ, నైపుణ్యమైన కార్మిక శక్తి కారణంగా TCS, Cognizant వంటి కంపెనీలు రాష్ట్రాన్ని ఎంచుకుంటున్నాయి.

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు

గ్లోబల్ ప్రమాణాల లాజిస్టిక్స్, విద్యుత్ విశ్వసనీయత, కనెక్టివిటీ వంటి అంశాలు గూగుల్ యొక్క విశాఖ ఏ ఐ డేటా హబ్ వంటి పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి.

సహజ సౌందర్యం

రాష్ట్రం తన సహజ సౌందర్యం, పర్యాటక సామర్థ్యాన్ని ఉపయోగించి 2029 నాటికి 50,000 హోటల్ గదులు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రభుత్వ విధానాలు – వ్యాపార వేగం

వ్యాపార సౌలభ్యం, వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలు – ఇవన్నీ పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచుతున్నాయి.

రంగాలు మరియు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి

పునరుత్పత్తి శక్తి, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, ఉక్కు, పోర్టులు, అగ్రిటెక్, డ్రోన్లు, ఏఐ క్వాంటం టెక్నాలజీలలో రాష్ట్రం నాయకత్వ స్థానాన్ని సాధిస్తోంది.

ప్రభుత్వ వికేంద్రీకృత అభివృద్ధి మోడల్ ద్వారా ప్రతి జిల్లా పరిశ్రమల వృద్ధి, ఉద్యోగ సృష్టిలో భాగస్వామి అవుతోంది.


## చంద్రబాబు, పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 3

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## 16 నెలల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి



అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 3

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల ఏపీకి పెట్టుబడుల వెల్లువ సాధ్యమవుతోందని మంత్రి లోకేశ్ అన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 16 నెలల్లో రూ. 10లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయని చెప్పారు. అనకాపల్లిలో ఆర్సెల్లార్ మిత్తల్ రూ. 1.5లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోందన్నారు. బీపీసీఎల్ రూ. లక్ష కోట్లు,ఎన్‌టీపీసీ రూ. 160లక్షలకోట్లు పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పోటీపడి పనిచేస్తున్నామని చెప్పారు.

## విషాదం ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి





రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 3

రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మరణించారు. తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళ్లు నందిని (డిగ్రీ ఫస్టియర్), సాయిప్రియ (డిగ్రీ థర్డ్ ఇయర్), తనూష (ఎంబీఏ) హైదరాబాద్లో చదువుతున్నారు. ఇటీవల బంధువుల పెళ్లి ఉండటంతో సొంతూరుకు వచ్చారు. ఈ తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్ వెళుండగా బస్సు ప్రమాదం జరిగి చనిపోయారు.

## మీర్జాగూడ ప్రమాదం బస్సు డ్రైవర్ ఇతడే.




రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 3

రంగారెడ్డి జిల్లా మీర్జాగూడలో ప్రమాదానికి గురైన బస్సు ఆర్టీసీ హైర్ వెహికల్ (అద్దె)గా గుర్తించారు. డ్రైవర్ పేరు దస్తగిరి బాబా అని పోలీసులు వెల్లడించారు. బస్సు నంబర్ TG 34TA 6534. ఈ తెల్లవారుజామున 4.40 గం.కు బస్సు తాండూరు బస్టాండ్ నుంచి బయల్దేరింది. 6.15AMకు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కండక్టర్ రాధ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆమె ఎడమవైపు కూర్చోవడం వల్లే ప్రాణాలు దక్కినట్లు తెలుస్తోంది.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ సాయం..







య ల మంచిలి మండలం నివాస్ న్యూస్ నవంబర్ 3

యలమంచిలి మండలం గంగడుపాలెం గ్రామంలో తుఫాన్ ప్రభావం వలన వేటకు వెళ్లలేని మత్స్యకార కుటుంబాలకు తుఫాను సాయంగా, ప్రభుత్వం ప్రకటించిన 50 కేజీల బియ్యం, 5 రకాల నిత్యావసర సరుకులను కూటమి నాయకులతో కలిసి అందజేసిన మంత్రి నిమ్మల.

## గూడూరి వారి పెండ్లి వేడుకలలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ



భద్రాచలం నివాస్ న్యూస్ నవంబర్ 3

భద్రాచలం బస్టాండ్ ఎదురుగా జయ భారతి హాస్పిటల్ డాక్టర్స్ గూడూరి సుదర్శన్ రావు , డాక్టర్ జయ భారతి కుమారుడు వివాహ మహోత్సవంలో భాగంగా డాక్టర్ మహిత్ గూడూరి ఎంఎస్ ని పెండ్లి కుమారుడిని చేసిన సందర్భంగా అక్షింతలు వేసి ఆశీర్వదించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ,

సతీమణి ప్రవీణ ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్

విజయవాడ నివాస్ న్యూస్

నవంబర్ 3 విజయవాడ ఐటీఐ కాలేజ్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా హాస్పిటల్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంగళవాయిద్యాలు, మంత్రోచ్ఛారణల మధ్య వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, వీఐపీ, ఏసీ జనరల్ వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి మొత్తం కలియతిరిగి అందుబాటులోని సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి లోకేష్ ను ఆసుపత్రి నిర్వాహకులు



ప్రత్యేక జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అందరితో కలిసి మంత్రి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో వసుధ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ జి.లక్ష్మీ కుమార్, సీఈవో కె.సుధాకర్ తో పాటు ఎంపీ కేశినేని చిన్ని(శివనాథ్), మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులు, కార్మికుల భద్రత పై ప్రత్యేక దృష్టికి సారించాలి

**-ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు**
**-మిర్జాగూడ బస్సుప్రమాద ఘటన పై దిగ్ర్భాంతి**
**-ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమాన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**

పటన్ చేరు: నవంబర్ 3 (నివాస్ న్యూస్ ప్రతినిధి) వరుస ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడానికి ప్రభుత్వ అసమర్థత అధికారుల అలసత్వమే కారణమని ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది మైనింగ్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా అధికలోడుతో వాహనాలను నడపడం కారణంగా దుమ్ము ధూళి వాహనదారులపై పడటం మరియు నెంబర్ ప్లేట్లు లేకుండా ఇష్టారితిన వాహనాలు తిరుగితున్న వారి పై చర్యలు తీసుకోకపోవడం కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని లక్డారం గ్రామంలో అధిక లోడు కలిగిన టిప్పర్ ల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోయారాని తరచు జాతీయరహదారి 65 పైన ప్రమాదాలకు ఒవర్లోడ్ టిప్పర్లు కారణం అవుతున్నాయని మెట్టుశ్రీధర్ గుర్తు చేశారు ప్రవేటు బస్సు ట్రావెల్ ప్రమాద ఘటన మరువకముందే ఇటువంటిది జరగడం దురదృష్టకరమని కంపేనీలా ప్రమాదాల కారణంగా



అనేకమంది కార్మికులు మరణిస్తున్నారు కాబట్టి ప్రభుత్వం కార్మికులు ప్రయాణికుల భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే తనిఖీలు చేస్తున్న అధికారులు నిద్రమత్తు వీడి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఈ సంధర్భంగా మెట్టు శ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది.


# రంగారెడ్డి చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో కొనసాగుతున్న శవపరీక్షలు.



రంగారెడ్డి జిల్లా నివా స్ న్యూస్ నవంబర్ 3

చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 19 మృతదేహాలకు శవపరీక్షలు.. మృతుల్లో 14 మంది వివరాలు గుర్తించిన అధికారులు. ఇప్పటివరకు 9 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించి బంధువులకు అప్పగింత. ఉస్మానియాకు చెందిన 3 ఫోరెన్సిక్ బృందాల ఆధ్వర్యంలో శవపరీక్షలు.. శవపరీక్షలు నిర్వహిస్తున్న తాండూరు, వికారాబాద్‌కు చెందిన ఒక్కో బృందం. శవపరీక్షల అనంతరం కుటుంబసభ్యులకు మృతదేహాల అప్పగింత.. స్వస్థలాలకు మృతదేహాలను పంపుతున్న అధికారులు.


# ఘోర రోడ్డు ప్రమాదంకారు, లారీ ఢీ.స్పాట్ లో నలుగురు మృతి



బాపట్ల జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 3

బాపట్ల(D) కర్లపాలెం(M) సత్యవతిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి కారు, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు మృతి చెందగా.. ఇద్దరు బాలురు గాయపడ్డారు. మృతులు కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు(65), లక్ష్మి (60), పుష్పవతి (60) శ్రీనివాసరాజు (54)గా గుర్తించారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కుమారుడి సంగీత్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# అమీన్‌పూర్ గ్రామంలో ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న "కాట దంపతులు





అమీన్పూర్ : నవంబర్ 3 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని అలరించిన ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అమీన్‌పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన కాట దంపతులు, గ్రామ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి, సమృద్ధి మరియు శాంతి సౌభ్రాత్రల కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఈ నెల 20న తిరుమలకు రానున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, 21న శ్రీవారి దర్శనం

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 3

నేడు లండన్లో పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్న సీఎం చంద్రబాబు కుల, చేతివృత్తిదారులకు ఎలాంటి పరికరాలు (ఆదరణ 3.0) అందించాలనే విషయమై మంత్రి సవిత అధ్యక్షతన నేటి నుంచి 3 రోజుల పాటు సమావేశాలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ కాలేజీల డిమాండ్

# రూ.500కే రూ.16 లక్షల ప్లాటు గెలిచింది



యాదాద్రి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 3

లాటరీలో ఓ 10 నెలల చిన్నారిని అదృష్టం వరించింది.తెలంగాణా రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో తీసిన లక్కీ డ్రాలో రూ.500కే ఏకంగా రూ.16 లక్షల విలువైన ప్లాటును గెలుచుకుంది. రామ్ బ్రహ్మచారి అనే వ్యక్తి 66 గజాల ప్లాటుకు లక్కీ డ్రా నిర్వహించారు. శంకర్ అనే వ్యక్తి ఫ్యామిలీ పేరుతో 4 కూపన్లు తీసుకోగా.. 2307 అనే నంబరుతో కుమార్తె హన్సికకు ఈ బహుమతి దక్కింది. రూ.500కే ప్లాటు దక్కడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు.

# పాపికొండల బోటింగ్ షురూ



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 3

పాపికొండల బోటింగ్ మళ్లీ మొదలైంది. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని గండిపోచమ్మ వద్ద నిన్న రెండు బోట్లలో 103 మంది పర్యాటకులు బోటులో షికారుకెళ్లారు. వాస్తవానికి దీపావళికి ముందే ఈ బోటింగ్ ప్రారంభమైనప్పటికీ భారీ వర్షాలు, వరదలతో నిలిచిపోయింది. తాజాగా సాధారణ వాతావరణం ఉండటంతో అధికారులు అనుమతిచ్చారు. కార్తీక మాసం కావడంతో తిరిగి పర్యాటకుల తాకిడి పెరగనుంది.

# ఉపాధి హామీ కొత్త డిజిటల్ హాజరు



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 3

ఉపాధి హామీ కూలీల హాజరులో అక్రమాలను అరికట్టేందుకు ఈ కొత్త విధానం నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. హాజరు నమోదు కోసం ప్రధానంగా ఎన్ఎంఎంఎస్ (ఎన్.ఎం.ఎం.ఎస్) మరియు ఫేస్ ఆర్‌డీ యాప్ (Face RD App) లను ఉపయోగిస్తారు. కూలీలు రోజుకు రెండు సార్లు (ఉదయం 8 గంటలకల్లా, మధ్యాహ్నం 4 గంటలకు) హాజరు నమోదు చేయాలి. ఫేస్ ఆర్‌డీ యాప్ ద్వారా గ్రూప్‌లో ఒకరిని ర్యాండమ్‌గా ఎంపిక చేసి, వారి ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా గ్రూప్ హాజరును గుర్తిస్తారు. ఈ కొత్త విధానం అమలు కోసం జిల్లాలో కూలీల ఈకేవైసీ (e-KYC) ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. నిజంగా పనికి వచ్చే కూలీలు నష్టపోకుండా ఉండేందుకే ఈ యాప్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు తెలిపారు.

# నలుగురు విద్యార్థులు.. ఆరుగురు ఉపాధ్యాయులు

యడ్లపాడు : మండల కేంద్రమైన యడ్లపాడులోని లూథరన్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడీ) బి.లింగేశ్వరరెడ్డి సోమవారం సందర్శించారు. గతంలో ఈ పాఠశాల మూసివేతకు ఉత్తర్వులు జారీ అయినప్పటికీ, రికార్డులు పూర్తిస్థాయిలో విద్యాశాఖకు అప్పగించకపోవడం, తిరిగి విద్యార్థులు ఉన్నారనే సమాచారం నేపథ్యంలో విద్యాసంస్థ నిర్వహణపై క్షేత్రస్థాయి విచారణకు వచ్చినట్లు ఆర్జేడీ తెలిపారు. ఎంఈవో ఎంవీ నాగరత్నంతో కలిసి విచారణకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో నలుగురు విద్యార్థులు ఉండగా, ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్నట్లు గుర్తించామని, అదనపు ఉపాధ్యాయులను లూథరన్ సంస్థ పరిధిలోని ఇతర పాఠశాలల్లోనే సర్దుబాటు చేయాల్సి ఉందని చెప్పారు. అయితే ఆ దిశగా యాజమాన్యం చర్యలు తీసుకోలేదన్నారు. మూడేళ్ల నుంచి హైస్కూల్ విద్యార్థుల సంఖ్య తగ్గుతూ చివరకు జీరో హాజరు అని తెలియడంతో పాఠశాల మూసివేతకు ఉత్తర్వులు జారీ చేయడం చేశామన్నారు. పాఠశాల మూసివేతకు సంబంధించిన రికార్డులను జిల్లా విద్యాశాఖ అధికారికి (డీఈవో) అప్పగించాలని గతంలో ఉత్తర్వులిచ్చినా పూర్తి స్థాయిలో అప్పగించలేదని చెప్పారు. ప్రస్తుతం ఉన్న నలుగురు పిల్లలు ఎక్కడ నుంచి వస్తున్నారు, ఎప్పుడు వచ్చారనే విషయాలను ఆరా తీస్తామన్నారు.

# హైదరాబాద్‌లో 'డిజిటల్ అరెస్ట్' మోసం వృద్ధుడిని బెదిరించి రూ.51 లక్షల స్వాహా!

రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి నుంచి రూ.51 లక్షల వసూలు

బాంబు పేలుళ్ల కేసులో ఇరికిస్తామని బెదిరించిన సైబర్ నేరగాళ్లు

వీడియో కాల్ చేసి బాధితుడిని బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా చేసిన వైనం

నగరంలో ఈ వారంలో ఇది రెండో అతిపెద్ద సైబర్ మోసం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న పోలీసులు



హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 3 హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలో మోసాలకు పాల్పడుతున్నారు. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో అమాయకులను భయభ్రాంతులకు గురిచేసి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. తాజాగా శ్రీనగర్ కాలనీకి చెందిన 78 ఏళ్ల రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి వీరి వలలో చిక్కి రూ.51 లక్షలు పోగొట్టుకున్నారు.

అసలేం జరిగిందంటే..!

బాధితుడికి కొన్ని రోజుల క్రితం ఒక అపరిచిత నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను ముంబై క్రైమ్ బ్రాంచ్ ఏసీపీనని పరిచయం చేసుకున్నాడు. బాధితుడి మొబైల్ సిమ్ కార్డును బాంబు పేలుళ్లు, కిడ్నాప్ కేసుల్లో వాడారని, అతని పేరు మీద ఇతరులు మరికొన్ని సిమ్ కార్డులు తీసుకున్నారని నమ్మబలికాడు. అంతేకాకుండా మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నాయంటూ సీబీఐ పేరుతో ఉన్న నకిలీ నోటీసులను కూడా చూపించి తీవ్రంగా బెదిరించాడు.

ఆ తర్వాత బాధితుడిని వీడియో కాల్ ద్వారా 'డిజిటల్ అరెస్ట్' చేశారు. ఎవరితోనూ మాట్లాడకుండా, బయటకు వెళ్లకుండా కట్టడి చేశారు. కేసు నుంచి బయటపడాలంటే బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులో 95 శాతం బదిలీ చేయాలని, విచారణ పూర్తయ్యాక ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తామని నమ్మించారు. తీవ్ర భయాందోళనలకు గురైన బాధితుడు, వారు చెప్పిన ఖాతాలకు రూ.51 లక్షలు బదిలీ చేశాడు. కొద్దిసేపటి తర్వాత మోసపోయానని గ్రహించి సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

నగరంలో ఈ వారంలో ఇలాంటి తరహాలో జరిగిన రెండో భారీ మోసం ఇది. కొన్ని రోజుల క్రితమే, 73 ఏళ్ల వృద్ధురాలిని సైబర్ నేరగాళ్లు ఇదే పద్ధతిలో రూ.1.43 కోట్లు మోసం చేశారు. చైల్డ్ ట్రాఫికింగ్, హత్య కేసుల్లో నిందితుడి వద్ద ఆమె ఆధార్ కార్డు దొరికిందని, అరెస్ట్ చేస్తామని బెదిరించి డబ్బులు కాజేశారు.

ఇటీవల హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఫొటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని కొందరు డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అపరిచిత వ్యక్తులు అధికారులుగా చెప్పుకుని ఫోన్లు చేస్తే నమ్మవద్దని, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కేసు నవంబర్ 24కు విచారణ వాయిదా



హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 3 రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి విడుదల చేసిన నోటిఫికేషన్‌ను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సస్పెండ్ చేస్తూ అక్టోబర్ 9న ఉత్తర్వులు జారీ చేసి విషయం తెలిసిందే. అయితే, ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మరోసారి విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వంతో పాటు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, వాదనల సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది ఎన్నికల నిర్వహణపై బెంచ్?కు తమ అభిప్రాయం తెలిపేందుకు మరింత గడువు కావాలని కోరారు. మరోవైపు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా తెలిపింది. దీంతో కేసులో తదుపరి విచారణకు ధర్మాసనం ఈ నెల 24కు వాయిదా వేసింది.

# చింతలతండాలో దారుణం

గొర్రెల కాపరిపై రాళ్ళు, కర్ర తో దాడి ..అక్కడికక్కడే మృతి చెందిన గొర్రెల కాపరి



పల్నాడు జిల్లా నివాస్ న్యూస్

నవంబర్ 3 విజయపురిసౌత్ పల్నాడు జిల్లా మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో దారుణం జరిగింది. తన పొలం లోకి గొర్రెలు వచ్చాయనే కోపంతో విచక్షణ కోల్పోయిన వ్యక్తి గొర్రెల కాపరిపై రాళ్ళు, కర్ర తో దాడి చేయడంతో గొర్రెల కాపరి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తెలంగాణ లోని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన గొర్రెల కాపరి జగ్గప్పల సాయి తో పాటు మరో 6 గురు వ్యక్తులు గత కొంత కాలంగా వలస వచ్చి చింతలతండా శివారులో జీవాలు కాస్తూ జీవిస్తున్నారు.

చింతల తండాకు చెందిన రమావత్ బుడ్డా నాయక్ తన పొలంలో గొర్రెలు ఎందుకు మేపుతున్నావని జగ్గప్పల సాయి(26) పై రాయి, కర్రతో దాడి చేశాడు. దీనితో జగ్గప్పల సాయి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి వివాహం జరిగి మూడు నెలలు అని తెలుస్తుంది. సాటి మనిషిని కనీస కనికరం లేకుండాకొట్టి హత్య చేయడం దారుణం. మానవత్వం మంటగలిపే ఈ దుర్ఘటన స్థానికంగా కలకలం రేపింది.